# పారదర్శకంగా సరకుల పంపిణీ

## కార్యశాలలో డీఎస్వో వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న డీఎస్వో

ఒంగోలు అర్బన్, న్యూస్ టుడే: చౌకధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పారదర్శకంగా సరకులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా పౌరసరఫరాల అధికారి టి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక ప్రకాశం భవన్ సమావేశ మందిరంలో ఈ పాస్ విధానంపై జిల్లాలోని అర్బన్ ప్రాంతాల చౌకధరల డీలర్లకు కార్యశాల నిర్వహించారు. నూతనంగా ప్రవేశపెడుతున్న ఈ విధానం ద్వారా సరకులను ఎలా సరఫరా చేయాలో లింక్‌టెక్ టెలిసిస్టం ప్రైవేట్ లిమిటెడ్ నుంచి అసిస్టెంట్ మేనేజర్ కె.చంద్రశేఖర్ డీలర్లకు వివరించారు. జిల్లాలోని అర్బన్ ప్రాంతాలలో 320 చౌకధరల దుకాణాల్లో ఈ విధానాన్ని అమలు చేయబోతున్నట్లు డీఎస్వో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 26 నుంచి ఎంపిక చేసిన దుకాణాల్లో ఈ యంత్రాలను అమర్చుతామని అన్నారు. మార్చి నుంచి అమలు చేయాలని అన్నారు. డీలర్ల సంఘం నాయకులు, డీలర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దార్లు, ఆహార తనిఖీ అధికారులు, కిరోసిన్ డీలర్లు పాల్గొన్నారు.